# నీకన్నా పశువు నయం



కొత్తపల్లి బంగార రాజు

నటాలి

ప్రచురణలు



'నాటక అభిజ్ఞ',
'నాటక కళారత్న',
'నాటక విద్యాసాగరుడు'
'నాటకరంగ కంప్యూటర్'
'ప్రయోగాత్మక నాటక చక్రవర్తి'
'కళా సేవామణి',
'ప్రపూర్ణ కళానిధి',
'లలితకళా వాచస్పతి'

# Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

**DTAA, DTAD, NSD (ITW), Ct.L.P.(O), Drg. Gr. 1 , B.E. (Mech.), Ct. Homeopathy, M.B.A., PGDAS, Jr.DIF, AMIE. Ct. Introduction to Acting (U.S.A.)**

<u>బిరుదు ప్రదాతలు</u>-

శ్రీకళా కౌముది(గాజువాక), క్రియేటివ్ కామెడీ క్లబ్(విశాఖ), సంగీత మాధురి(గాజువాక), అభిమాన సంఘాలు-నటాలి (బి.హెచ్.పి.వి.),శ్రీనవ్యకళా సమితి (హరిపాలెం,అనకాపల్లి.), అక్షర ఆర్ట్స్(ఏలూరు),శ్రీపైడిమాంబ విజయకళానికేతన్(విజయనగరం),కళారంజని ఆర్ట్స్& శ్రీ ఋషి సేవా సంస్థ (పెదగంట్యాడ)...

<u>పురస్కారములు</u>-

విశాఖ కల్చరల్ అకాడమీ, విశాఖఫైన్ ఆర్ట్స్&కల్చరల్ అకాడమీ, TRR ఛారిటబుల్‌ట్రస్ట్, కూరెళ్ల గ్రూప్‌ట్రస్ట్స్, శ్రీప్రభాసాంబ సాహితీపీఠం, A.P. Govt. (10 వేలు నగదు), కళావేదిక, గరిమ సాంస్కృతిక వేదిక(విశాఖ), రుద్రరాజు ఫౌండేషన్(గణపవరం), వేదుల హరి(బొబ్బిలి), ఆంధ్ర సారస్వత సమితి(మచిలీపట్నం)...

<u>సత్కారములు</u>-

<u>విశాఖ</u>: కొ.న.నా.కల్చరల్ అకాడమీ; పి.ఎ.సి.టి.;ఏ.యూ.థియేటర్ ఆర్ట్స్;విశాఖ సాహితి, AVK జూ॥కాలేజి&రంగస్థల కళాకారుల సమాఖ్య(గాజువాక);CWC స్టీల్‌ప్లాంట్(ఉక్కునగరం).

<u>పెదగంట్యాడ</u>: సాహిత్య సుధ ; A.P.Z.G.S.

<u>పాలకోడేరు</u>: Z.P.H. స్కూలు; జూ॥ కాలేజి; శ్రీగోస్తనీనది తీర్థోత్సవ కమిటి;

<u>భీమవరం</u>: DNR కాలేజి; గురజాడ కళానికేతన్.

ఎ.పి.ప్రేక్షకనటీ,నటసమాఖ్య&క్షత్రియసేవాసంఘం(విజయవాడ),సాహితీమిత్రులు(బందరు), ప్రగతికళామండలి(సత్తెనపల్లి),తెలుగుసాహితీసమాఖ్య(తాడేపల్లిగూడెం),వల్లవిఆర్ట్స్(ప్రొద్దుటూరు), జాహ్నవి(అనపర్తి),అ.వో.పా.(ఖమ్మం),రమ్యసాహితీసమితి(పెనుగొండ),శ్రీకళానమితి(బొబ్బిలి), శ్రీకృష్ణదేవరాయలు సాహిత్య, సాంస్కృతిక సేవాసమితి(ఒంగోలు),పొన్నూరు నాటకకళాపరిషత్, గుంటూరుజిల్లా రచయితల సంఘం(చిలకలూరిపేట), అరవింద హైస్కూల్(కుంచనపల్లి), చైతన్య భారతి(గజపతినగరం),ఇండియన్ హైకూక్లబ్(అనకాపల్లి),అభినయ థియేటర్‌ట్రస్ట్ (హైదరాబాదు).

<u>కవిసత్కారాలు</u>- కృష్ణాజిల్లా రచయితలసంఘం(విజయవాడ);అమర్‌ఆర్ట్ ఎకాడమీ(భీమవరం), విశాఖ సాహితి; సృజన..విశాఖ .....



నాటిక



# నీ కన్నా పశువు నయం

(పిల్లలు - పశువుల్లా నటించి
ఆడి - పాడి చెప్పే నీతి కథ)



"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )



01



## నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

---------------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------

39 టీ.వీ. & స్క్రీన్ యాక్టింగ్ (T.V. & SCREEN ACTING)

69 ఫిల్మ్ యాక్టింగ్ (FILM ACTING)

*40* నటనా శిల్పం (TheTechnique of Acting)

* నటనకు నాంది (శ్వాస సాధన, స్వర సాధన, శారీరక సాధన, పాత్ర సృష్టి ... )

* *నట శిక్షణాలయం* (ఆంగిక,సాత్విక,వాచిక,ఆహార్యాభినయాలు,దుస్తులు,సెట్టింగ్,లైటింగ్)

* నటనలో ఉత్తమ శిక్షణ (కాబోయే నటీనటుల కోసం...)

* ఆధునిక తెలుగు నాటక రంగం- ప్రయోగాలు

(ప్రయోగాత్మక నాటకరంగం,మూకాభినయ నాటకరంగం,ముఖవాడ నాటకరంగం,వీధి నాటకరంగం)

23 *పాత్ర ధారణ* * *బెస్ట్ సెట్* (డ్రామా, టీ.వీ., సినిమా)

* *సంభాషణలు* * *నట శిక్షణ - సద్యోనటన*

21 *బాల నట శిక్షణ* 22 *రంగ శిల్పము*

24 *మన నాటక రంగం* (ఆదర్శమూర్తులు) (ప్రసంగములు)

26,27,28 '*మానవుడే నా సందేశం*' ఆకాశవాణి ప్రసంగాలు(సంగ్రహజీవితచరిత్రలు)-3భాగాలు

29 నటుడు ("*నటుడి కదలికలు*") (ఉత్తమ నటుడు కావాలంటే...)

30 నటన ("*నటుడి చర్యలు*") (ఉత్తమ నటన కోసం...)

31 దర్శకుడు ("*నటుడు-పాత్ర*") (*ఉత్తమ దర్శకుడు* కావాలంటే...)

32 దర్శకత్వం ("*నటుడు-స్వరము*") (*ఉత్తమ దర్శకత్వం* కోసం...)

33 నాటక ప్రతి (*నాటకం-పాత్రలు*) (*ఉత్తమ నాటక రచన* కోసం...)

25 *నాటక రచయిత* (నాటక రచయిత కావటం ఎలా?)

* *ఆదర్శమూర్తులు* -1 & -2 కవిశేఖరులు (20-నాటక కర్తల సంగ్రహ జీవిత చరిత్రలు)

*ఆదర్శమూర్తులు* -3 రంగరత్నాలు & -4 నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు)

*48* పాశ్చాత్యనాటక కర్తలు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

67 పాశ్చాత్యనాటక ప్రముఖులు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

54 నాటక శైలి (రియలిజం,నేచురలిజం,సింబాలిజం,సర్రిలిజం,ఎక్స్ప్రెషనిజం,అబ్సర్డిజం..)

* *రంగస్థల రహస్యాలు* (Special Visual and Sound Effects)

55 దీపన శిల్పం (*ఉత్తమ దీపనం* కోసం...) (TECHNIQUE OF LIGHTING)

70 దుస్తుల పరికల్పన (COSTUME DESIGN) 71. మేకప్ (MAKEUP)

61 వ్యక్తిగత నటశిక్షణ; 66. సంస్కృత నాటక కర్తలు; 101) సంగీత స్వర కర్తలు

65 నాటకం-దృశ్యం (నిర్మాణము) 68. నాటకం-నటన (జీవితరంగం-నాటకరంగ)

62 రంగ సామగ్రి 63. రంగస్థల కళ

73 దర్శకుడు - చిత్రీకరణ ('ఉత్తమ దర్శకత్వం' కోసం...) (PICTURIZATION)

74 దర్శకుడు-పాత్రచిత్రణ (DIRECTOR-CHARACTERIZATION)

75) 4 అభినయములు & 100) 9 రసములు (నాట్యశాస్త్రం)

99) స్క్రీన్ ప్లే-రూప నిర్మాణము (SCREENPLAY-ANATOMY)

00) ప్రొడక్షన్‌లో దర్శకుడు & 00) కథా వికాసం (STORY DEVELOPMENT)

00) పాత్ర వికాసం (CHARACTER DEVELOPMENT) 00) ఉత్తమ విద్యార్థి

* నట పదకోశము (ఇంగ్లీషు-తెలుగు) (English-Telugu DICTIONARY)

--------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------

* ఆధునిక తెలుగు నాటకరంగం వ్యాసాలు : 34 *నాటకం అల్పాయుష్మాన్ భవః !*

& 35 *నాటకాంతంహి సాహిత్యం !* & 36 *కావ్యేషు నాటకం రమ్యం !*

& 72 *సర్వ జన రంజకం నాటకం!* & * *తెలుగు నాటక రంగం* (వ్యాసాలు)

* 38 నాటకం వేయనివ్వండి.. ప్లీజ్! (వ్యాసాలు) & 37 నటిద్దాం...రండి ! (వ్యాసాలు)

* *నా నా టి నా టి క కథలు* (నా కథలు నాటి కథలు నాటిక కథలు)

(10-కథలు& 20-పాటలతో *చంద్రిక* (జానపద నృత్య గేయనాటకం)&2-మూకాభినయ నాటికలు

*కోతివిద్యలు కూటికొరకే* (జంతు సంరక్షణ); *మనసారా...మాను సారా...* (మద్యపాన నిషేధం)

* *ఏకోనారాయణ* (ఏక పాత్ర నాటిక) & *మనిషి లో మనిషి* (ఒకటిన్నర నిమిషాల నాటిక)

-*ఎంకి* (జానపద నృత్య గేయ నాటకం) & *మనిషి మనిషే* (మూకాభినయ నాటిక)

* *కనరు వినరు మూర్ఖులు* (ఆరోగ్యకరమైన ప్రయోగాత్మక నాటిక)

* *నీ కన్నా పశువు నయం* (పిల్లలు-పశువుల్లా, ఆడి- పాడి-చెప్పే నీతి కథ)

* *కనబడుటలేదు* (అక్షరజ్యోతి- బాల కార్మికుల నాటిక)

* *క్యూ (1,2,3,4,5)* (ఆధునిక వీధి నాటకం-వినియోగదారుల ఉద్యమనాటిక)

* *ఆలు* & *కన్నె కన్న కలలు* (మగ పాత్రలేని నాటిలు)

* *రక్తం రంగు ధారం* (THREAD OF SCARLET) అపరాద పరిశోధన,అనువాదనాటిక

*42 గ్రహణం విడిచిన పూర్ణిమ* (స్త్రీ వాద నాటిక - మద్యపాన నిరసన నాటిక)

*41 ఆ...క...లి...* (CRY OF THE POOR) -ఆ...క...లి...చావాలి. మనుషులు కాదు.

*46 దేహాంతరప్రాప్తి* (పునర్జన్మ లేక ముక్తి) (నవలా నాటకం) తెలుగులో తొలి ప్రయోగం!

56) *చిన్నమ్మాయి పెళ్లితాంబూలం* (స్త్రీ పాత్రలేని నాటిక)

57) *వ.ని.త.* (స్త్రీ పాత్రలేని నాటిక) (ప్రయోగాత్మక నాటిక)

58) *తీరని బంధం* (స్త్రీ పాత్ర లేని నాటిక)

59) *ఎంకి* (జానపద నృత్య గేయ నాటకం) శ్రీనండూరివారి ఎంకిపాటలు ఆధారం

60) *గబ్బిలము* (చారిత్రక పద్యనాటకం) శ్రీగుఱ్ఱం జాషువా ఖండకావ్యం ఆధారం

64) నత్ (స్వీయ నటనా నాటిక), మాయామయము (దృశ్యంలో నటుడు లేని నాటిక)

యం.ధర్మరాజు(ప్రయోగాత్మక ఏకపాత్రాభినయం),యూనియన్ లీడర్ (ఏకపాత్ర ప్రాసంగిక నాటిక)

76) బలవంతురాలుఏకపాత్ర సంభాషణం), మూడు ముగింపులు !?

కలికి కామాక్షి (గేయనాటిక), విముక్తి (కిడ్నాప్ కథ), ఓ శ్రామిక గీతం (నృత్యం)

* *రంగాలంకరణ* (తెలుగు విశ్వవిద్యాలయం -ప్రసంగము)

50) ప్రయోగాత్మక నాటకరంగం (అమెరికా 3 వ తెలుగు మహాసభలు -ప్రసంగము)

51) నాటకం-తెలుగు భాష,సాహిత్యం,పత్రికా రచన(యు.జి.సి. జాతీయ సదస్సు-ప్రసంగం)

52) ఆధునిక తెలుగు నాటక రంగం-దృశ్యపరికల్పన (ఎ.యూ. సెమినార్-ప్రసంగం)

53) జానపద కళలు (చిత్రలేఖనం) (రాష్ట్ర స్థాయి సదస్సు-ప్రసంగం)

* *రారాజు* (స్వీయ చరిత్ర) & *47 ప్రయోగాత్మకనాటక చక్రవర్తి* (జీవిత రేఖాచిత్రణ)

* *నటాలి చరిత్ర'* & * *శ్రీ కళా కౌముది చరిత్ర*

* *రారాజు కవితలు* (గురజాడ, గిడుగు, గరికపాటి, పాతూరి, ఉగాది కవితలు, సాయి పాటలు)

* ఏక పాత్ర (అభినయము, రచన, దర్శకత్వము) & * లఘునాటికలు (SKITS)



కథా రచయిత, ప్రయోగాత్మక నాటక రచయిత, కవి, వక్త, ప్రయోక్త, కార్యకర్త, నాటక ప్రవక్త, రేడియో వక్త, విద్యావేత్త, బహుభాషా వేత్త, యోగాభ్యాసకుడు, ఉపాధ్యాయుడు, రైతు, ఫోటో గ్రాఫర్, ఈతగాడు, నాటక - చిత్రకళా న్యాయనిర్ణేత, చదరంగం ఆటగాడు,ప్రచారకుడు,ప్రయాణీకుడు,రూపశిల్పి, రంగశిల్పి, విమర్శకుడు, నటుడు,దర్శకుడు, చిత్రకారుడు, అనువాదకుడు, ఇంజినీర్, శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త, సహస్రాధిక ప్రసంగ కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి.

---

*రచయిత* - Er. కొత్తపల్లి బంగార రాజు. *కలం పేరు* - రారాజు.

*జన్మదినం* - 1 , ఫిబ్రవరి, 1947 - 'ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవం'

*వక్త* - ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ (అమెరికా) సభల్లో (1 3 0 0) ప్రసంగించిన 'సహస్రాధిక ప్రసంగ కర్త'.

- ఆకాశవాణి విశాఖ కేంద్రంలో (105+3) ప్రసంగించిన 'శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త'.

*నటన* - సౌజన్యారావు(కన్యాశుల్కం),రాజాఈడిపస్(రాజాఈడిపస్),లార్డ్ మెకార్డీ(జాతీయజ్యోతి),శంకరం(ఫణి)

*దర్శకత్వం* - శిరీషిక(డా.అబ్బూరి),విదూషకుని ఆత్మహత్య(శ్రీశ్రీ), యుగసంధ్య(డా.అత్తిలి),ఎంకి(నండూరి)

*రంగశిల్పి* - శిరీషిక(డా.అబ్బూరి),లయ(డా.అబ్బూరి),రాజాఈడిపస్(ఎల్.సుబ్బారావు),సినీవాలి(సి.ఆత్రేయ)

*రూపశిల్పి* - క్యూ(1,2,3,4,5),కోతివిద్యలు కూటికొరకే,మనసారా...మాను సారా...,కనబడుటలేదు(రారాజు)

*రచనలు* - నీ కన్నా పశువు నయం, కనరు వినరు మూర్ఖులు, ఏకోనారాయణ, దేహాంతరప్రాప్తి, ఆలు, క్యూ

*రంగస్థల గ్రంథాలు* - బాల నటశిక్షణ, సద్యోనటన, సంభాషణలు, రంగస్థల రహస్యాలు, రంగ శిల్పము, పాత్రధారణ, నటన, దర్శకత్వం, నాటకప్రతి, బెస్ట్ సెట్, దీపనశిల్పం, దుస్తులు, నటశిక్షణాలయం, టీ.వీ.&స్క్రీన్ యాక్టింగ్, నటనలో ఉత్తమశిక్షణ, నటనకు నాంది, నటనాశిల్పం, నాటక శైలి, మేకప్, ఆధునిక నాటక రంగం-ప్రయోగాలు, పాశ్చాత్యనాటక కర్తలు, నాటక రచయిత, నటుడు, దర్శకుడు, ఆదర్శమూర్తులు, కవిశేఖరులు, రంగరత్నాలు, నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు) .......

*వక్త :* మన నాటక రంగం (ప్రసంగములు); 'మానవుడే నా సందేశం' (ఆకాశవాణిలో 105 ప్రసంగాలు)

*వ్యాస కర్త* : నాటకం అల్పాయుష్మాన్ భవః !, నాటకాంతంహి సాహిత్యం !, కావ్యేషు నాటకం రమ్యం!, సర్వ జన రంజకం నాట్యం!, తెలుగు నాటక రంగం మొ॥ వ్యాస సంకలనాలు.

*కవి* : 'రారాజు కవితలు' (కవితా సంకలనం)

*కథకుడు* : 'నా నాటి నాటిక కథలు' (కథా సంకలనం)

*టీ.వీ.నటులు* : ' వేట' (సి.ఐ.పాత్ర, టెలీ ఫిల్మ్-2005); 'స్ట్రగ్లర్స్' (ఫాదర్ పాత్ర, టెలీ ఫిల్మ్-2010)

*ఇంటర్వ్యూలు* : ఆకాశవాణి విశాఖ; దయాల్ సిటీ కేబుల్; ఆర్ టీ.వీ.; 41 పత్రికా ఇంటర్వ్యూలు.

*ఉపాధ్యాయుడు* : నట శిక్షణాతరగతులు & ఎ.యూ. థియేటర్ ఆర్ట్స్ (ఎక్స్టర్నల్-ఫేకల్టీ & ఎగ్జామినర్)

*పదవులు* - కన్వీనర్ 'నటాలి' & వ్యవస్థాపకులు 'శ్రీకళా కౌముది' (Cell 93472 68860)

*నివాసస్థలం* - MIG-IIA 287 వినాయకనగర్, పెదగంట్యాడ, విశాఖ-44 (Ph. 0891-2516758)

*స్వగ్రామం* - పాలకోడేరు, భీమవరం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా. (Ph. 08816-248 363)

నాటిక

# నీ కన్నా పశువు నయం

(పిల్లలు - పశువుల్లా నటించి
ఆడి - పాడి చెప్పే నీతి కథ)

Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

ప్రథమ ముద్రణ - 19 ఆగస్టు 2010 ( రారాజు 39 వ పెళ్లిరోజు)
- మా మనుమరాలు శ్రీ కీర్తి 8 వ, జన్మదినం.

గమనిక : ఆంధ్రప్రదేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ వారు ఇచ్చిన సైటేషన్ నెం.
**11068 / సాతె 800 / 7389 /1894.8132 బంగా -**
28 వ, సాధారణ తెలుగు పుస్తకముల జాబితా-'బి'. మరియు 37 వ, పేజీ.

ప్రతులు - కోరిక మీద కావలసి నన్ని-

వెల - **30** రూ.లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.
( ఈ నాటిక ప్రదర్శించేవారు విధిగా తెలియపర్చాలి. ఇది వారి బాధ్యత.)

మనవి -" నాటక సమాచారం పంపండి! నాటక గ్రంథ రచనకు సహకరించండి! "
-" నాటక గ్రంథాలు కొని, చదవండి! నాటకరంగ ప్రగతికి సహకరించండి! "
-" నాటక రంగానికి ప్రచారం తక్కువని మర్చిపోకుండా సహకరించండి! "
-"మీ అమూల్యమైన సూచనలు,సలహాలు వ్రాసి, నటాలికి సహకరించండి!"

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' )& పోస్టల్ ట్యూషన్
**MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar ,**
**PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044**
**Res. Ph. (0891) 2516758.Cell No. 934 72 688 60**



**చేత - నటాలి**
**(Experimental Theatre Centre)**

# అంకితం

అమ్మకీ నాన్నకీ ....



**మాతృదేవోభవ !**

**పితృదేవోభవ !**

ప్రేమతో

కొత్తపల్లి బంగార రాజు ( రారాజు )

రచయిత

## ప్రియమైన అయ్యా ! ఒక్క మాట !

ఈ చిన్న గ్రంథాన్ని చదివి మీరు ఇది నాటకం కాదన్నా ఈ గ్రంథకర్త రచయిత కాదన్నా నాకు పేచీ లేదు. మీరు నాటకాలన్న వాటిని నాటకాలని నే నొప్పుకోను గనుకనూ, మీరు రచయితలన్న వారిని రచయితలుగా నేను గుర్తించను గనుకనూ పేచీ లేదన్న మాట!

అయితే ఉన్న మాట చెప్పుకోక తప్పదు. ఇది పిల్లల కోసం చేసిన రచన.( ఒక్కొక్కప్పుడు అరవై ఏళ్ళ వాళ్ళని పిల్లలుగా పరిగణించవలసి వస్తోంది. అది వేరే కథ). ఈ "నాటకాన్ని" చూస్తే కూడా ఎడ్యుకేట్ కావొచ్చు.

అన్నింటి కన్నా ముఖ్యమైన విషయ మొకటుంది. ఈ రచనలో పెద్ద లోపాలే వునాయి.

మొదటిది : ఇది పరిషత్తులకు పనికిరాదు.

రెండు : ఉత్తమ నటుడు, ఉత్తమ హాస్యనటుడు, వగైరా బహుమతులకి తగిన పాత్రలు ఇందులో లేవు. స్త్రీ పాత్ర లేని నాటకాన్ని తెలుగు దేశం చాలా చూసింది గాని అసలు పాత్రలే లేని నాటకాన్ని చూడటం బహుశా ఇదే ప్రథమం.

ఈ "నాటకాన్ని" నేను చూసాను. ఆనందించాను. ఇతరులు ఆనందించగా చూసాను.

అంచేతనే పేచీ లేదని నేనన్నది. ఎవరికన్నా పేచీ వుంటే నా పూచీ లేదు.

గోపాల కృష్ణ అబ్బూరి
6 అక్టోబరు 1984



డా॥ గోపాల కృష్ణ- గురువుగారితో రచయిత రారాజు.

# స్వగతం

---

ఉన్న నీతా కథల్లో పంచతంత్రం మిన్న!
నన్ను ఉత్తేజ పరిచింది నిన్న!
నాకూ ఓ నీత కథ రాయాలని పించింది!
మీకు జంతువుల కథ చెప్పాలని పించింది!!

మనిషి స్వార్థపరుడు
మనిషి దురాశాపరుడు
మనిషి ఈర్ష్యాపరుడు
మనిషి మోసగాడు
కాదంటారా????

మనిషి విశ్వాసఘాతకుడు
మనిషి అసత్యవంతుడు
మనిషి సోమరిపోతు
మనిషి హిపొక్రేట్
కాదంటారా????

మనిషి దొంగవాడు
మనిషి హంతకుడు
మనిషి మతవాది
మనిషి కులవాది
కాదంటారా????

తేలుకి కొండెంలోనే విషం
పాముకి పంటిలోనే విషం
మనిషికి వల్లంతా విషం,,, విషం
కాదంటారా????

పులి పులిని చంపదు
సింహం సింహాన్ని చంపదు
మనిషి మనిషిని చంపును
కాదంటారా????

సర్పం విషజంతువు
పులి కౄరజంతువు
లేడి సాధు జంతువు
అది పశువు నైజం
మనిషి వంచన (గుణం)
వేయలేను అంచనా ఇది నిజం
కాదంటారా????

అందుకే
మనిషికన్నా పశువు నయం-
అని, స్వగతంలో నేను!
అయితే, ఆ మనిషి నీవు-
నీకన్నా పశవు నయం!!
కాకుంటే, ఆ మనిషి నీవు-
నువ్వు పశువు కన్నా నయం!!

- రచయిత.

సర్వే జీవా సుఖినోభవంతు !!! 01 అక్టోబర్ 2012

" వందేమాతరం " ఎందరో మహానుభావులు ! అందరికీ వందనాలు!!

01 అక్టోబర్ 2012 లో అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సు (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్)-11) హైదరాబాద్‌లో ప్రారంభించారు. 19 వరకూ నిర్వహిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన ఈసదస్సుకు 193 దేశాల నుంచి 8000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. సరిగ్గా ఇదే సమయంలో నేను హైదరాబాద్‌లో ఉండగా, ఈ పుస్తకం రెండవ ముద్రణకుగాను డి.టి.పి. చేస్తుండటం నాకు ఎంతో సంతోషం కలిగింది. ఈ విషయం మీద నేను 30 సం॥ల క్రితం ఆలోచించడం, నా తొలి గ్రంథంగా అచ్చులో తీసుకొని రావటం ఆనందాన్ని కలిగించింది.

ఈ నా తొలి పుస్తకం తల్లిదండ్రులకు అంకితం చేశాను. తొలి ముద్రణ 2000 కాపీలు అచ్చువేయించాను. మాటలకన్నా కవిత ఎక్కువప్రభావం చూపుతుందని 'స్వగతం'గా నా తొలిపలుకు కవితలో వ్రాశాను.

నేను పని చేసిన సంస్థ బి.హెచ్.పి.వి. (విశాఖ) ఉద్యోగులు ఈ నాటిక పుస్తకం కొని ప్రోత్సహిం చారు. అలాగే చాలా జిల్లాలలో ప్రభుత్వ గ్రంథాలయాలు ఈ పుస్తకం కొనుగోలు చేసి ప్రోత్సహించటం నా అదృష్టం! శ్రీబోర వేణుగోపాల గౌతమ్, జంతు సంరక్షణ సంస్థ, పెదగంట్యాడ, వారు నన్ను కొన్ని సభలకు ఆహ్వానించారు. ప్రసంగాలు చేశాను. రాష్ట్రస్థాయిలో విశేష కృషి చేసిన గొప్పవ్యక్తి శ్రీపిలా రామకృష్ణ, పరిచయం అయ్యారు.

నేను 2010 లో ఒకనాడు జిన్నూరు లైబ్రరీకి వెళ్లాను. లైబ్రేరియన్‌ని పరిచయం చేసుకొన్నాను. ఆయన పోకెట్‌లోని చిన్న పుస్తకంలో నేను వ్రాసిన 'స్వగతం'ను ఆయన రాసుకొన్నది చూపించి, చదివి వినిపించారు. ఇలా నా రచన ఎంత మందిని ప్రభావితంచేసి వుంటుందోనని తలచి, చాలా ఆనందించాను.

నేను రెండు, మూడు సార్లు మాంసాహారం తినటం మానివేయాలని ప్రయత్నం చేశాను. ఇంటిల్లపాది తినటంతో నేను పూర్తిగా మానటం కుదిరేది కాదు. 2000 సం॥ నుంచి నా శ్రీమతి, నేను మాంసాహారం తినటం పూర్తిగా మానివేశాము. 1990-2005 మధ్య కాలంలో నా శ్రీమతి ఒకటి, రెండు కుక్కల్ని పెంచింది. 1989 లో మా ఇద్దరు అబ్బాయిలు విద్యార్థిదశలో, పావురాళ్లను, లవ్ బర్డ్స్‌ని, కుందేళ్లను కొంతకాలం ఇంట్లో పెంచారు. నేను రైతు కుటుంబంలో జన్మించినందున, పాలేరు రానప్పుడు, గేదెలకు గడ్డి మేత వేయటం, నీళ్లకు కాలువ / చెరువుకు తోలుకొని వెళ్లటం,పోతులబండి తోలటం, కోళ్లనుమేపటం, మొ॥ పనులు చాలా అరుదుగానే చేశాను. మర్చిపోలేని ఓ సంఘటన-మా పెద్దమ్మకు సంతానంలేదు, నా బాల్యంలో కొన్ని నెలలు ఆమె వద్ద పెంచింది. ఆవు లేగదూడను ఇష్టపడేవాడినట, అందుకు దాని వద్దకే తీసుకొనివెళ్లి అన్నం తినిపించేదట. ఆ అనుబంధంవల్ల నన్ను మావూరు తిరిగి ఓ మనిషితో పంపించేటప్పుడు, ఆ ఆవును, దూడను కూడా వెంట పంపించిందట. అవి లేక పోతే నేను అన్నం తిననేమోనని మాపెద్దమ్మ భయం. ఆమెకు నామీద అంత ప్రేమ!

ఈ సదస్సుల్లో మాంసాహారం విందులు ఆరగిస్తూ జంతు సంక్షేమం గురించి నిర్ణయాలు తీసుకోవటం ఎంతవరకు సమంజసమో వారినే మనస్సాక్షిగా అడిగి తెలుసుకోవాలి!ప్రతి ఏటా అక్టోబర్ మొదటి వారంలో ప్రపంచ వన్య మృగ వారోత్సవాలు జరపడం అంతా చూస్తుంటే, అది ఒక తంతు గాని, విచిత్రంగాని కనిపిస్తుంది! అక్టోబర్ 4 న, ప్రపంచ జంతు దినోత్సవం జరుపుతన్నారు.ఎవరి కోసం? దేని కోసం?వారు కొంతైనా జంతువులకు మేలు చేస్తే, ఆ మూగజీవులకు అంతకన్నా కావలసిన దేముంది? "సర్వే జనా సుఖినోభవంతుః!" గా స్వార్థంగా తమకోసమే ఈ జనం ఆలోచించటంతోపాటు "సర్వే జీవా సుఖినోభవంతుః!" అని ఆలోచించి కార్యాచరణ చేస్తే అన్నిజీవులు సుఖంగా ఉంటాయి కదా?!

సర్వేజీవా సుఖినోభవంతుః! కొత్తపల్లి బంగార రాజు

# నీ కన్నా పశువు నయం

(పిల్లలు - పశువుల్లా నటించి
ఆడి - పాడి చెప్పే నీతి కథ)

---

ఇందులోని జంతువులు

1.) నక్క
2.) కాకి
3.) దోమ
4.) కుక్క
5.) జింక
6.) గుడ్లగూబ
7.) గోవు ఇవి సంభాషించే జంతువులు
8.) కోడి
9.) తేనెటీగ
10.) సింహం
11.) పులి
12.) పావురం
13.) ఏనుగు
14.) చిలుక

ఇవి సంభాషించని జంతువులు

I.) నెమలి
II.) కోకిల
III.) గోరువంక

సంభాషించని మానవులు

A.) నాగరికుడు
B.) ఆటవికుడు

# నీ కన్నా పశువు నయం

(పిల్లలు - పశువుల్లా నటించి
ఆడి - పాడి చెప్పే నీతి కథ)

---

అది సంధ్యాసమయం-

ఎఱుపు, పసుపు కాంతులతో ఆకాశం సుందరంగా ఉంది - పశువులు, పక్షులు నివాస స్థలాలికి తిరిగిపోయే సమయం- అది ఓ అరణ్య ప్రాంతం. గడ్డి, మొక్కలు, చెట్లు, పొదులుతో ఆ ప్రదేశమంతా పచ్చగా, ముచ్చటగా ఉంది. పశుపక్ష్యాదులన్నీ కలసి చర్చించుకోవాలని అరణ్యంలో ఆ చోటుకి చేరుకొంటున్నాయి.

పశువుల్లారా!
పక్షుల్లారా!
పురుగుల్లారా!
రారాండీ! రారండీ!
సర్వసభ్యులా
సమావేశానికి
రారాండీ! రారండీ!

ప్రపంచానికి
ప్రసిద్ధి చెందిన
ఏకైక సభకు
రారాండీ! రారండీ!

కాకమ్మా !
రావమ్మా !
"మా" సభకు
"కావ్" ('రాను', అన్న వ్యతిరేకార్థంతో)
కాదమ్మా
"మన" సభకు.
"కావ్" "కావ్" (అంగీకారంగా)

చిలకమ్మా
రావమ్మా
మన సభకు
"అలాగే"



రావమ్మా-
చిలకమ్మా
వస్తోంది!
"వస్తాను".

గోమాతా!
"అంబా" (ఏమిటన్న ప్రశ్నార్థకంగా)
రావమ్మా
మాతోనీ
"అంబా".... (అంగీకారంగా)

మృగరాజా (కోపంగా చూచింది)
"అయ్య బాబోయ్"
మా రాజా !
రావయ్యా మాతోనీ
రావయ్యా మాతోనీ

పులిరాజా (కోపంగా కదిలింది)
"అమ్మబాబోయ్."
మృగరాజా
రమ్మనవయ్యా మనతోని
రమ్మనవయ్యా మనతోని

గజరాజా
"హూ" (ఘీంకరించును)

వస్తున్నావా మన సభకు
వస్తున్నావా మన సభకు

దోమల్లారా!
చీమల్లారా!
ఈగల్లారా!
తేనె టీగల్లారా!

మీరు రండీ
మీరు-మేము
అంతా ఒకటే
మీరు రండి ...

నక్క లేని సభ
ఏల ఉత్తమమౌనయ్యా!
నక్క బావ
నీవు మాతో రావయ్యా!

గున్న మామిడి మీద
గుడ్లగూబ
దిగిరావయ్యా!
తెల్ల తెల్లని ఓ పావురమా!
"కుహూ""కుహూ"
కూతలు కూస్తూ!
కురిసే
చల్లచల్లని వెన్నెల్లో
మెల్లమెల్లగా రావమ్మా!

ఛంగు ఛంగున గంతులువేసే
ఓ జింకా!

చక్కా చక్కని చుక్కలదానా
వాలు కన్నుల చినదానా
బంగారు వన్నె చిన్నెలదానా
కంగారు ఏల బేలా!
కలసి కబుర్లాడదాం
కలవరపడక
కలసి రావే మాతో!

కుక్కా! ఓ కుక్కా !
“భౌ...... భౌ....”
దొంగవారం కాదయ్యా!
దగ్గరవారం లేవయ్యా!
ఒక్కమారు ఆపవయ్యా!
ఆ మొరగటం!
ఒక్క మారు చేరవయ్యా
మాతో తిరటం!

చింతపల్లి అడవుల్లో
చేరుకుందామా!
“ఉష్” ఎవరికీ తెలియకుండా
సభ జరుపు కుందామా!
మన సభకు
మానవుల
అంతరాయం
లేకుండా
చూచుకొందామా!
మన సభికుల్ని
వాళ్ళు
చంపకుండా
కాపాడుకుందామా!



మానవ విజ్ఞానం
అద్భుతమైనది
మారణ యంత్రం
అది కనుక్కొన్నది!
దైవసృష్టిని
నాశనం చేసే
అధికారం
ఎవరిచ్చారు
ఈ మానవులకు?
దీన్ని అరికట్టే
మార్గాలు
పథకాలు
ఆలోచిద్దా
రారాండీ! రారండీ!

(అది రాత్రి సమయం. జంఉవులన్నీ ఆ చోట గుంపుగా చేరాయి.
చంద్రుడు ఆకాశంలో చక్కగా కనిపిస్తున్నాడు.వెన్నెల్లో అడవి అందంగా, కడురమ్యంగా కనిపిస్తోంది.)

**నక్క** : గౌరవనీయులైన జంతువుల్లారా, పక్షుల్లారా, పురుగుల్లారా!
ముందుగా నన్ను నేను పరిచయం చేసుకొంటాను. నేను నక్కని మీకు తెలుసు. అందరం ఇక్కడ చేరుకొన్నాం- సంతోషం. అయితే మన సభకు ఎవరిని అధ్యక్షులుగా పెట్టుకుందాం? ఇది ముందుగా ఆలోచించ వలసిన విషయం. కాకీ, ఓ కాకీ నువ్వు ఎవరినైనా ప్రతి పాదించగలవా?

**కాకి** : ఓ... నేను ప్రతిపాదించిన దాన్ని నీవు బలపరుస్తావా, నక్క బావా?
అడవికంతా రాజు!
మృగాలందరికీ రాజు!
ప్రపంచమే అంగీకరించిన రాజు!
- "సింహం"
మన మృగరాజు!
ఇంకో విషయం ఈ సందర్భంలో గుర్తుచేస్తాను.
హిందూదేశానికి గుర్తు సింహాలేనని మర్చిపోకండి!

**దోమ** : ఆగు కాకమ్మా! అంతటితో ఆగు! కాస్త నా మాట కూడా విను మరి, దోమ కదా అని విస్మరించకు.

బలమైన కాళ్ళు కలది!

బలమైన శరీరం కలది!

వినాయకుని తల కలది

గజరాజు! మన రాజు!

అయినా, ఐరావతం- ఇంద్రుని వాహనం కూడా!

**కాకి** : పార్వతీ దేవికి, దుర్గాదేవికి -"సింహం"మాత్రం వాహనం కాదా?

సింహం అధ్యక్షునిగా ఉండాలి!

**కొన్ని జంతువులు** : కాదు - ఏనుగు.

**మరి కొన్ని జంతువులు** : కాదు - సింహం.

(అనేక అరుపులు దెబ్బలాటలు)

**నక్క** : ఆగండి!

సింహం దేవతలకు వాహనం కావచ్చు!

ఐరావతం దేవునికి వాహనం కావచ్చు!

ఎద్దు - ఈశ్వరుడికి,

గుఱ్ఱం - కల్కికి,

దున్నపోతు - యమునికి,



కాకా - శనికి,

సప్తహయములు - సూర్యునికి,

హంస - బ్రహ్మకి,

ఎలుక - వినాయకునికి,

హంస - సరస్వతికి,

గుడ్లగూబ - లక్ష్మికి,

నెమలి - కుమారస్వామికి,

గరుత్మంతుడు - విష్ణువుకి,

వాహనాలు కావా???

అంతెందుకు, దేవుడే - వరాహ, నృశింహ, మత్య, కూర్మ, జంతువులుగా అనేక అవతారాలు ఎత్తలేదా? ఇవన్నీ మానవులు కల్పించినవి - మానవులకు ప్రామాణికమైనవి - మన జంతువులకు కాదు. ఈ వాదులాట ఇంతటితో ఆపి మరెవరినైనా ప్రతిపాదించండి.

**నక్క** : మోసం చేసే మానవుణ్ని
మోసంతోనే జయించాలంటే
జిత్తులమారి తనం అవసరం!
అందుకు "నక్క బావని" ఎందుకు అధ్యక్షునిగా పెట్టుకోకూడదు?

**జింక** : కుక్కా ఒక్క క్షణం ఆగు. ఇంక ఈ జింక చెప్పే మాటలు కూడా వినండి మరి! మనిషితో ముఖాముఖిగా ఎదుర్కొనే గొప్ప ధైర్యసాహసాలు కలది ముఖ్యంగా గుడ్లగూబే! గొప్ప తెలివితేటలు (విజ్ఞానం)కలది కూడా "గుడ్లగూబే"! పురాతన పట్టణమైన ఎతెన్స్ (**Athens**)కి చిహ్నం-గుడ్లగూబ. ఈ కారణంచేత నేను 'గుడ్లగూబ'ని అధ్యక్షునిగా ప్రతిపాదిస్తున్నాను.

**గుడ్లగూబ** : ఆపండి. ఇక మీ ప్రతిపాదనలు! ఇక్కడున్న అందరూ గొప్పవారే! ఎవరికున్న ప్రత్యేకతలు వారికున్నాయి! ఓ జింకా, నీవు మాత్రం అధ్యక్ష పదవికి తగవా? నీవు సాధు జంతువువి చాలా అందమైన దానివి. మునులు ఎందరో నిన్ను ఆశ్రమాల్లో పెంచేవారు. కవులు నిన్ను వర్ణించారు.

అది సరే, పదవికోసం దెబ్బలాట అనవసరం. ముఖ్యంగా మనం ఇక్కడ కలుసుకున్నది మానవులు మనల్ని నాశనం చెయ్యటాన్ని అరికట్టాలని, దానికి మార్గాలు ఆలోచించి, పథకాలు వేయాలని దాన్ని మీరు విస్మరిస్తున్నారు జాగ్రత్త!

ఛీ! మానవుడు స్వార్థపరుడు. స్వార్థంతో 'మానవుడు' పదవికోసం దెబ్బలాడతాడు. ఎన్నికలు కూడా నిర్వహించి పోటీలు పడతాడు. పదవికి కక్కుర్తిపడి ధనం వ్యయం చేస్తాడు. మత్తు పానీయం తాగిస్తాడ, కులం, బలం చూపిస్తాడు. అబద్ధాలు ఆడి, మోసాలు చేసి అక్రమ పద్ధతులు అవలంబించి, అన్యాయాలతో పదవికోసం ఎగబాకుతాడు. పంచాయితీ ఎన్నికలు, రాజ్యసభ ఎన్నికలు, లోకసభ ఎన్నికల్లో మానవుడు పదవికోసం పడే పాట్లు గుర్తుకొస్తున్నాయి. నీచమైన మానవుల్లా మనం మనల్ని తగ్గించుకొని కించపర్చుకోనక్కర్లేదు.

అయినా ఇక్కడ అధ్యక్షుని అవసరం ఏం వచ్చింది? రౌండ్ టేబుల్ సమావేశంలా, గుంపుగా చేరి మనందరం సమాన హోదాలో చర్చలు జరుపుకుందాం! అందరం కలసి ఒక మార్గానికి వద్దాం! ఒక నిర్ణయం తీసుకొందాం! అప్పుడు మానవుల మీద మన ఆధిక్యతను నిరూపించు కొందాం!

(అన్ని జంతువులు ఆనందంతో నృత్యాలు చేస్తాయి.)

ఇది ఒక వసంత సమయం!
ఇది ఒక వెన్నెల రాతిరి!

ఆకులు చిగిర్చే కాలం ఇది!

పూవులు పూచే ప్రదేశమిది!

ఆశలు తీరే ఘడియలు ఇవి!

కోరికలు ఫలించే వేళలు ఇవి!

పంజరం విడిచి వచ్చిన ఓ పక్షీ!

విలువకు, సంపదకు చిహ్నమా!

సిగ్గేలనే బేలా, తీయవే తీయని రాగం!

వసంతకోకిలా కూయవే కమ్మని నాదం!

(కూ... కూ.... కూతలు మారుమోగాయి.....)



చల్లని వేళ ఇది!

పచ్చని పంట ప్రదేశమిది!

మనస్సు హాయిగా ఉన్నది!

తనువ పులకించుచున్నది!

నెమలీ! ఓ జాతీయ పక్షీ!

ఆడవే ఓ ఆట ఆడవే!

రంగు రంగుల ఈకలున్న దానా!

వళ్ళంతా వేయి కన్నులున్న దానా!

నెమలీ! ఓ జాతీయపక్షీ!

చేయవే ఓ నృత్యం చేయవే!

నృత్యానికి ప్రతీక నెమలికాదా!

కన్నయ్యకి ప్రీతి నెమలికన్ను కాదా!

(నృత్యాలు.....) ------------------------------

**గోవు** : సరే! ఇక అసలు విషయాని కొద్దాం!

"మనిషి" మన పశువులకు చేస్తున్న అన్యాయాల్ని, అక్రమాల్నిఅరికట్టాలని, అందుకు పథకం వేయాలని, ఈ " ప్రపంచ జంతు మహాసభ " జరుపుకొంటున్నాం. పశువుల్ని, పక్షుల్ని, పురుగుల్ని, జల చరాల్ని- వల, గేలం, బాణం, తుపాకు, విష పదార్థాలు, ప్రేలుడు మందులు ఇంకా ఎన్నో సాధనాల ద్వారా హింసిస్తున్నాడు. ఆది మానవుడు భయంతో, మూర్ఖత్వంతో, ఆకలి తీర్చుకోటానికో రాళ్ళతో, కర్రలతో, కత్తులతో,కటార్లతో, ఈటెలతో జంతు బలులు- అనాగరికంగా చేసేవాడు. నేటి మానవుడు తుపాకులతో, సిరంజిలతో, ఎలక్ట్రికల్ సాధనాలతో పరిశోధనల పేరిట, వినోదం కోసం, నాగరికంగా

చిత్రహింసలు పెడుతున్నాడు.

ఇది సహించరాని విషయం. ఆధునిక విజ్ఞానంతో మనిషి ప్రకృతిని తన సొంతం చేసుకొంటున్నాడు. మనిషి తన విజ్ఞానానికి తనే మురిసిపోతు న్నాడు. కానీ పశు పక్ష్యాదుల్ని హింసిస్తున్నాడు.

ఒక్క జీవిని సృష్టించ లేని ఈ అల్పమానవుడు - దానవుడై కొన్ని వేల జీవుల్ని నాశనంచేస్తున్నాడు. ప్రకృతిని నాశనం చేసే అధికారం కానీ, దైవసృష్టిని నాశనం చేసే అధికారం కానీ ' మనిషి ' కి ఎవరిచ్చారు?

దీన్ని మనం తీవ్రంగా ఎదుర్కోవాలి!

ముందుగా నేను- గోవుగా ఏ విధంగా 'మనిషి' వల్ల బాధపడుతున్నానో మీకు మనవి చేసుకొంటాను.'మనిషి' మా జాతిని చాలా స్వార్ధానికి వాడుతున్నాడు. ఎద్దుల్ని బండి లాగటానికి, గానుగు ఆడించటానికి, నాగలికట్టి భూమి దున్నించటానికి వాడుతూ మమ్మల్ని-ముల్లుకర్రతోనో, కంచీతోనో బాధపెడుతూ పని చేయించుకొంటాడు.ఫలితాన్ని తాను అనుభవిస్తాడు. ముఖ్యంగా ఇది వ్యవసాయ దేశం గాబట్టి మా జాతిని బాగా ఉపయోగిస్తున్నారు. మరో విషయం మా జాతిని చంపి మా మాంసాన్ని కూడా ఆహారంగా ఉపయోగిస్తున్నారు.

ఇది ఎంత దారుణం? మనిషి ఎంత కసాయివాడు?

ఇంకో విషయం, మనిషి ముఖ్యంగా ' **HYPOCRATE** '.

నా సంగతి చూడండి. నేను సాధు జంతువును . అపాయకరమైన జంతువును కాదు. నేను పాలు ఇస్తాను. పాలతో, వెన్న,నెయ్యి,పాలపొడి,పాలకోవ, ఇంకా ఎన్నో పదార్థాలు చేసుకొంటాడు -భుజిస్తాడు. పాలు సంపూర్ణ ఆహారం కూడా!

నేను కేవలం గడ్డితిని - మనిషికి పాలిస్తాను.

'మాత' గా పూజించినట్లు వాడు నటిస్తాడు !

నా పాలన్నీపితుక్కోవటానికి నన్ను పెట్టేహింస అంతా,ఇంతా కాదు. న్యాయ పరంగా పాలు నాబిడ్డకి రావాలి కాని వాడు - మనిషి నా పాలు దొంగిలిస్తాడు. దాని వల్ల నాబిడ్డకి పాలు లేక ఆకలికి ఎంత దారుణంగా గురి అవుతుందో ఒక్కసారి ఆలోచిం చండి! ఆకలి బాధతో నాకళ్ళ ముందే నా బిడ్డ చనిపోతుంది.

నేను ముసలి దాన్ని అయిపోయి పాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నప్పుడు నా మానాన్న నన్నువదలి వేస్తాడు. ఆకలితో శేష భాగాన్ని జీవించి - మరణిస్తాను.

" గో మాతట " " గో మాత" **HYPOCRATE** వాడునూ-"గంగిరెద్దుగా" ఎద్దును అలంకరించి పూజించిన వాడే ముల్లు కర్రతో పొడుస్తూ పనిచేయిస్తాడు-దీన్ని బట్టి చూచినా మనిషి **HYPOCRATE** అని తెలుస్తుంది-ఛీ మనషి .

కాకి : నేను కాకిని.. మీ అందరికంటే నాకే ఎక్కువ మనిషితో సన్నిహితం అని తలస్తున్నాను. అందుకే ఈమనిషి గురించి వాడి బుద్ధిగురించి బాగా తెలుసు.మనిషి, గోపు చెప్పినట్లు **HYPOCRATE** ఎంత మాత్రం సందేహంలేదు. నా విషయంలో కూడా ఒక ఉదాహరణ చెప్పి ఆ తర్వాత నేను చెప్పదలచింది మనవి చేసుకుంటాను. మనిషి పితృదేవతలకు పిండాలు వేసి కాకి ముట్టేవరకు పడిగాపులుపడి కాచుకు కూర్చుంటాడు. ఆ సమయంలో ఆదరించి అన్నం పెట్టటం ఓ తంతు మాత్రమే. ఆ కార్యక్రమం ముగిసిం తర్వాత ఇంటి మీద కాకి వాలితే చాలు తరమి కొడతాడు. ఇది **HYPOCRATE** కాదా అని అడుగుతున్నాను. మనిషి **HYPOCRATE** మాత్రమే కాదు గొప్ప స్వార్థపరుడు. మనిషి ఏదైనా కనిపిస్తే చాలు చాటు మాటుగా, చడీ చప్పుడు కాకుండా తన సొంతం చేసుకోటానికి ప్రయత్నిస్తాడు. అదే కాకి అయితే "కావ్""కావ్" అని అరుస్తూ తక్కిన కాకుల్ని కూడా పిలిచి అన్నీ కలసి తింటుంటాయి. మా కాకుల్లో ఉన్నంత "సంఘీభావం" ఈమనిషికి ఎంత మాత్రం లేదు.దీనికి ముఖ్యంగా స్వార్థపరుడు కావటం వల్లే! అంతెందుకు మనుషులు సంఘాలుగా చేరి సంఘీభావంతో ఏవేవో సాధించాలను కొంటారు. ఆశయాలు బాగానే ఉంటాయి. ఆశలు మాత్రం పోవు. మనిషి తన స్వంతం కోసం సంఘాల నుంచే ఒకడికి తెలియకుండా ఒకడు దోచుకు తింటాడు. దీన్ని బట్టి మనిషి ఎంత స్వార్థపరుడో మనకు తెలుస్తుంది.

మనిషి ముఖ్యంగా దొంగనాయాలు! బంగారం కోసం, డబ్బు కోసం అనేక విలువైన వస్తువుల కోసం ఊళ్ళల్లో ఇళ్ళల్లో, బస్సుల్లో, రైళ్ళల్లో, కర్మాగారాల్లో, ఎక్కడ బడితే అక్కడ చివరికి దేవాలయాల్లో దొంగతనాలు చేస్తున్నాడు! అవకాశం ఉన్నంతలో సంఘాన్ని దోచేవాడే ప్రతిమనిషి! పైగా నేను దొంగనని నాది దొంగ బుద్ధి అని నిందిస్తున్నాడు. కాని నేను ఎందుకు తీస్తున్నాను? నా పొట్ట నింపుకోటానికి..అంతేకాని, నిల్వచేయటానికికాదు. అయినా నేను తినని వస్తువుల జోలికి పోనేపోను.కాని "మనిషి" అలా కాదు. తినేది, తిన్నది కూడా కూడ బెడతాడు. అందుకే వాడు మ... ని... షి... అయ్యాడు.

పకృతి సంపదను తన స్వంతం చేసుకొంటున్నాడు, స్వార్థంతో మనిషి. గాలి, నీరు, భూమి, ప్రకృతి సంపద అందరిదీను.అవి వాడు స్వంతంచేసుకొన్నా మనం లాక్కోవాలి! వాడిది దొంగబుద్ధి అవుతుంది కాని మనది కాదు.

ఇంకొక్క విషయం! మాకు కొన్ని నీతి-నియమాలున్నాయి. కట్టుబాట్లుఉన్నాయి. వాటిని అతిక్రమించిన ప్రతి కాకినీ తక్కిన అన్ని కాకులు కలసి సభచేసి"ముద్దాయి"ని ముక్కులతో పొడిచి తీవ్రచర్య తీసుకొంటాం! అదే మనిషి అయితే కోర్టుల్లో విచారణ

జరిపి డబ్బువున్నవాడికో న్యాయం, డబ్బులేనివాడికో న్యాయం జరిపిస్తారు. కోర్టుకు చెవులే కాని కళ్ళులేవన్న సామెతగా తయారయింది. నేరస్తుడు అతితేలిగ్గా తప్పించు కోగల్గుతున్నాడు. అమాయకుడు శిక్షింపబడుతున్నాడు. ఇవీ మనుష్యుల నీతి నియమాలు - కట్టుబాట్లు! అందుకే మ... ని... షి... అనిపించుకున్నాడు.

**కోడి** : "కొక్కురోకో .... కొక్కురోకో..." అంటూ తెల్లవారిందని తెలియజేసే కోడిని నేను! మమ్మల్ని అనేక రంగుల్లో చూస్తారు.

మనిషి ఆడకోడిగుడ్లు పీకవరకూమెక్కుతూ మా సంతాన నిరోధం చేసేస్తున్నాడు. అంతటితో తృప్తిపడక మమ్మల్ని హత్యచేసి మాంసం భుజిస్తాడు.పెంచటం-మమ్మల్ని హత్య చేయటానికే!

మాకు కత్తులు కట్టి మా జాతి మీదనే "వుసిగొలిపి" పందెం వేస్తాడు. మేం రక్తాలు కక్కుకుంటూ దెబ్బలాడు కొంటుంటే చూస్తూ ఆనందిస్తుంటాడు. మనిషి డబ్బులు కూడా పందెం కాస్తాడు. మేం రక్తాలు కక్కుకుంటూ దెబ్బలాడు కొంటుంటే చూస్తూ ఆనందిస్తుంటాడు. మనిషి... డబ్బులు కూడా పందెం కాస్తాడు.

చట్టాలు చేసేంతడు అది న్యాయం కాదని, దాన్ని వాడే ఉల్లంఘిస్తాడు. చట్టాలు చెయ్యటం వాడికే చెల్లింది, దాన్ని ఉల్లంఘించటం వాడికే చెల్లింది. ఆ "మనిషి" బుద్ధి పోనిచ్చుకోడు! ఛీ!మనిషి! అయినా మనిషికి ఆశ ఎక్కువ. అంతా ఇంతా కాదు. అన్నీ తనకే కావాలనుకొంటాడు. స్వార్థంతో అన్నీసంపాదిస్తాడు. ఉన్న దానికి సంతృప్తి పడక లేనిదానికి ఆశ పెంచుకుంటాడు."బాతు-బంగారు గుడ్డు" కథవల్ల మనిషి ఎంత దురాశాపరుడో అందరూ అర్థం చేసుకోవచ్చు!

**తేనెటీగ** : నేను తేనెటీగను. పువ్వుల్లో ఉన్నతియ్యటి మకరందాన్ని సేకరించి మేం బ్రతకటానికి త్రాగి మిగిలింది ఒకచోట దాస్తాం!అది మాకు ఆహారం దొరకని సమయాల్లో ఉపయోగి స్తుందని, ఆహారం కోసం మేం విహరించలేని వేళల్లో ఉపయోగిస్తుందని తేనెని దాచు కుంటాం! ఆహారం కోసం ఎంతో అహర్నిశలు కష్టించి పనిచేసి ప్రోగు చేస్తాం! మేం బ్రతకటం కోసం దాచుకున్న ఆహారాన్ని లాక్కుపోతాడు. మనిషి.

మరి, మనిషి ఆహారమే కాకుండా , అన్నీ నిలవ చేసేస్తాడే, తనకే కాకుండా తన తర తరాల వారికి. అది లాక్కుంటే ఊరుకుంటాడా? వాడికి ఎంత స్వార్థం! అందుకే మనిషి అనిపించుకున్నాడు!

**సింహం** : సోదర జంతువుల్లారా! మనిషి ఎంత స్వార్థపరుడో, దురాశా పరుడో వాడు ఎంత కసాయి వాడో, ఎంత హిపొక్రేట్, ఎంత దొంగ బుద్ధి కలవాడో, ఎంత అన్యాయం చేస్తాడో మీరు ఇంత వరకూ వాపోయారు, బాగుంది. నేను చెప్పేది అది కాదు. నన్ను

నేను పరిచయం చేసుకోనక్కరలేదు అనుకొంటున్నాను. నేను మృగరాజుని - సింహాన్ని - మీకు అందరికీ తెలుసు.

సోదర పులిని, నన్ను చాలా ప్రమాదకరమైన హంతకులని, క్రూరమైన హంతకులు అని, అందరూ అతి తేలికగ్గా అంటుంటారు. తక్కిన అన్ని మాంసాహారుల్లాగే మూమూ ఆకలి తీర్చుకోవటం కోసం చంపుతున్నాం.

మా వినోదం కోసం కాని, ఆటకోసం కాని మనిషిలా మేం ఎప్పుడూ చంపం. అంతే కాకుండా, ధైర్యసాహసాలతో బాహాటంగా ఎదుర్కొని వేటలో దెబ్బలాడి చంపుతాము. మా పొట్ట నిండినప్పుడు, ఆకలి తీరినప్పుడు చంపటం మానేస్తాం. మనిషి అలా కాదు - చంపటం వాడికి ఆట! అనవసరంగా మమ్మల్ని చంపటం వాడికి ఆనందం, వినోదం! అయినా మనిషి పిరికినాయాలు, పొదల చాటునో చెట్ల చాటునో దాక్కొని నక్కినక్కి వేటాడుతాడు. అదైనా మారణాయుధాలు, కత్తులు, తుపాకులు ఉపయోగి స్తాడు. సరే, వేటాడి మా మాంసం తింటాడా, అంటే - తినడు. మమ్మల్ని హత్య చేసేది కేవలం వాడి వినోదం కోసం మాత్రమే! "వన్యమృగ సంరక్షణ" వాళ్ళ ధర్మమా అని ఇలా కొందరం మిగిలి ఉన్నాం. లేకపోతే మొత్తానికి తుడిచి పెట్టుకు పోదుం. గృహాలంకరణ కోసం అందంగా అమర్చిన మా చర్మాలు మాత్రం గోడల్ని వ్రేళ్లాడుతూ ఉండేయి!

**పులి** : సోదరా! నేను జాతీయ మృగాన్ని! నన్ను గుండుతో కాల్చి వేసినా పర్వాలేదు - ఒక్క దెబ్బతో చస్తానుప కాని బానిసగా మాత్రం బతకలేను. ఏముంది తుపాకితో కాల్చిన ప్పుడు ఆ దెబ్బకు కాస్త నెప్పి తర్వాత వెంటనే చస్తాం. కన్ను మూసిం తర్వాత ఏ బాధాఉండదు! ప్రశాంత మైన ముగింపు. మనిషి కేవలం వాళ్ళ వినోదంకోసం మనల్ని బానిసలుగా చేయటం నేను ఎంత మాత్రం సహించలేక పోతున్నాను."సర్కస్" అనే ఓ తెలివి తక్కువ ఆటను కనుక్కొన్నాడు. మ...ని...షి...అందులో మనల్ని దారుణంగా హింసపెట్టి తెలివి తక్కువ పనుల్ని చేయించి, మనం బాధల్లోను, నెప్పులలోనూ ఉంటే వాడు ఆనందిస్తూ, సంతోషంగా వుంటాడు.ఇది నేను సహించలేక పోతున్నాను.

**పావురం** : నేను పావురాన్ని! 'శాంతి'కి చిహ్నం! మేం 'ప్రేమ'కి ప్రతీకలం! ఓర్పుకి 'మారుపేరు'! "అమాయకత్వా"నికి మమ్మల్నే చెప్పుకోవాలి! మేం అసలు స్నేహభావంగాని, దయా హృదయంతోనే ప్రవర్తిస్తుంటాం!

మేం పూర్వకాలం ఉత్తరాలు, సమాచారాలు, ప్రేమలేఖలు ఎంతో చక్కగా, నేర్పుగా జారీచేస్తూ మొదటి ప్రపంచయుద్ధకాలం వరకూ ఉపయోగపడ్డాం!మొగల్ చక్రవర్తి "అక్బరు" కాలంలో 20 వేల పక్షుల్ని ఉత్తరాలు చేరవేయటానికి ఉపయోగించాడు. ఆ పద్ధతులు ఇప్పుడు పోయాయి!

"నెహ్రూ"వంటి మహానుభావులు మమ్మల్ని బాగాఆదరించారు. క్రైస్తవుల మతగ్రంథం "బైబిల్"లో మాగురించి చాలా చోట్ల ప్రస్తావనవచ్చింది. భూప్రపంచమంతా నీటిలో మునిగిపోయినప్పుడు దేవుడు "మంచి వ్యక్తి" (**GOOD MAN**) అయిన "నోహ" (**NOAH**) రక్షించాడా! నోహ కుటుంబం కొన్ని పక్షుల్ని జంతువుల్ని పెద్ద పడవ ఎక్కారు. కానీ, భూ ప్రదేశం ఎక్కడో తెలియని పరిస్థితుల్లో వుండగా "పావురమే" సహాయంచేసి "ఒక మార్గాన్ని" చూపించింది.

మరోసారి ఆ పావురం ఒక "ఆలివ్ ట్రీ" కొమ్మ తీసుకొచ్చింది. ఆదిశగా వెళితే భూ ప్రదేశం వుంటుందని తన పడవని అటు వైపు మళ్ళించాలని తెలుసుకోగలిగాడు. అంతెందుకు, మేనక- కని పారేసి పోయిన బిడ్డని పెంచింది పక్షులు. అందుకే ఆ పాపకు 'శకుంతల' అని పేరు వచ్చింది.

పక్షుల నుంచే మనిషి ఇల్లు కట్టటం నేర్చుకొన్నాడు, ఎగరటం నేర్చుకొన్నాడు, పశు పక్ష్యాదుల నుంచే "సరిగమలు" - సంగీతం నేర్చుకొన్నాడు, ఆరోగ్యకరమైన "యోగాసనాలు" వేస్తున్నాడు.

"టప టప" మని మా రెక్కలు కదులు తున్నప్పుడు వచ్చే గాలి "గుండె జబ్బు"కి మంచిది అని కొందరు మమ్మల్ని పెంచవచ్చు. కాని పక్షవాతం వచ్చిన మనుషులు మా (**LAKKAPIGEON**) మాంసం జబ్బు తగ్గటానికి మంచిదని తింటారు.

"శాంతి"కి చిహ్నం అని మనిషి వాపోతూనే మమ్మల్ని చంపి, నమిలి మింగేస్తాడు.ఈ మ... ని... షి... పైకి చెప్పేది ఒకటి, చేసేది మరొకటి! వల పన్నడం బాగా తెలుసు లేదా తుపాకితో ఒక్క దెబ్బతో చంపేస్తాడు. పిట్టని కొట్ట - పొయిలో పెట్ట - కడుపున పెట్ట... ఇదీ వరస

నేను ఈ సందర్భంగా చెప్పేది ఏమిటంటే మన పశుపక్ష్యాదుల్లో బాగా "ఐకమత్యం" గా వుండాలి "మనిషి" చేసే ఘాతుక చర్యల్ని ఎదుర్కోవాలి. చిత్రగ్రీవుడు అతని బృదం బోయవాడు పన్నిన వల నుంచి హిణ్యకుడి ద్వారా బైట పడలేదా! లైన్ అండ్ ది మౌస్ స్టోరీ మీకు తెలియనిది కాదు! చీమ-పావురం కథలో చీమ వేటగాన్ని కుట్టి పావురాన్ని కాపాడలేదా! ఇదే విధంగా మనం అంతా ఐకమత్యంగా మెలిగి "మనిషి"ని ఎదుర్కోవాలని ప్రార్థిస్తున్నాను.

**ఏనుగు** : ఆకారాన్నిబట్టి నేను ఏనుగునని మీరు పోల్చే వుంటారు. ఏనుగు చచ్చినా - బతికినా వెయ్యే అన్న సామెతగా తయారయ్యింది.బతుకుతున్నంత కాలం మాచేత అంబారీలు గా ఉపయోగించి, ఎన్నో బరువులు లాగించి, చెట్లను పడగొట్టించి ఎన్నో ఉపయోగ కరమైన పనులు మాచేత చేయిస్తాడు"మనిషి".మావటివాడు అన్న"మనిషి"మమ్మల్ని

అంకుశంతో పొడుస్తూనే వుంటాడు. మా ఏనుగుల్ని, గుర్రాల్ని ఇదివరకు యుద్ధాల్లో రాజులు ఉపయోగించేవారు."మనిషి"రాజ్యకాంక్ష కొలదీ అమాయకమైన జంతువుల్ని యుద్ధంలో ఉపయోగించేవారు.మేం సర్వనాశనం అయినా రాజ్యాల్నిజయించి వాళ్ళు కీర్తి ప్రతిష్టలతో చరిత్రలో పేరు పొందారు.

ఇక మేం చనిపోయిం తర్వాత మా దంతాలతో ఎన్నో వస్తువులు తయారు చేస్తారు. ఎముకలు, చర్మం, మాంసం అన్నీ ఉపయోగిస్తారు.

నాకు ఒకవిషయం అనిపిస్తోంది."మనిషి"మనల్ని బానిసగామార్చటానికిగల కారణం ఏమిటంటే 'ఆడ ఏనుగు'ని "మనిషి" మగ ఏనుగు దగ్గరకు పంపిస్తాడు. అప్పుడు మగ ఏనుగు పెద్ద మనిషిలా తన మగతనం ప్రదర్శించాలని దాన్ని ప్రేమిస్తుంది. ఆ తిరుగుబోతు మన శత్రువయిన "మనిషి" కి అప్పగిస్తుంది. అప్పటి నుంచి మగ ఏనుగుది బానిస బ్రతుకు అవుతుంది. మనిషి మన మీద గెలుపొందటానికి కారణం వాళ్లు మన జాతినే నీచమైన పనులకు ఉపయోగిస్తారు.అందుకే పెంచుతారు కూడా. లేకపోతే నాకున్న బలంతో "మనషుల్ని"కాళ్ళతో త్రొక్కి, తొండంతో విరిచి, పిప్పి పిప్పి చేసి పచ్చడి చేసేస్తాను.

**కుక్క** : నేను కుక్కని, ఏనుగు చెప్పింది నేను కొంతవరకూ అంగీకరించను. మీ ఆడ ఏనుగులు సరిగా ప్రవర్తించటం లేదంటావ్ అది పొరపాటు. అనవసరంగా మన ఆడజంతువుల్ని తప్పుగా ప్రకటించకు. కృతఘ్నుడైన "మనిషి" మన ఆడజాతిని వాళ్ళ నీచమైన ఆడజాతిలా సమానంగా చేసేసింది. పదవికోసం ఉద్యోగం కోసం, స్వప్రయోజనాల కోసం మనిషి-ఆడమనిషిని ఉపయోగించటం అలవాటైంది.అదే జంతువుల్లోకి మనిషి ప్రవేశపెట్టాడు. మనం ఎందుకు శతృవుని అనుకరించాలి?"కృతఘ్నుత"మానవులకు ముఖ్యమైన నీతిసూత్రంగా తయారయింది. వాళ్ళు తియ్యటి మాటల ద్వారా అవి కప్పిపుచ్చుకొంటారు.

మనిషి ఎప్పుడూ కుక్క విశ్వాసాన్ని పొగుడుతాడు. క్షమించ దగ్గ చిన్న తప్పు మనం చేసినా అనుమానంతో చంపేస్తాడు.మీకు గుర్తుండే ఉంటుంది! **BETH GELERT,** కథ, యజమాని-తన కొడుకుని చంపేసిందేమో అన్న అనుమానంగా దాన్ని చంపి వేశాడు. కాని అదే నిజానికి అతని కొడుకును రక్షించింది.

అదంతా ఎందుకు 'మనిషి' ఎంత కృతఘ్నుడో మీ అందరికీ తెలుసున్న కథ ఒకటి గుర్తుకు తెస్తాను. దొంగ, యజమాని ఇంట్లో పడ్డప్పుడు, కుక్క కాస్త ఆదమరుపులో నిద్రిస్తోందని, గాడిద అరిచినందుకు దాన్ని యజమాని చావమోదాడు.ఆ అరుపులకు దొంగ పారిపోయాడు. ఉపకారం తలపెట్టిన ఆ గాడిదని - మన జంతువును - ఆ మనిషి కొట్టాడు. ఎంత కృతఘ్నుడు! ఛీ! మనిషి !

**చిలుక** : నేను చిలుకని - మమ్మల్ని పంజరంలో పెట్టి బంధించి 'మనిషి' మాటలు మాకు నేర్పుతాడు. ఇంపైన మా కూతలతో ఆనందించక, వంకర టింకరి మనిషి మాటలు నేర్పి, ఇకిలిస్తాడు. మనిషి కాని మేము నేరం చేయక్కుడుఆనే ఖైదీలై జైలు జీవితాన్ని అనుభవించ లేక పోతున్నాము. పక్షి-స్వేచ్ఛకి గుర్తు! ప్రతి పక్షీ స్వేచ్ఛగా బతకాలను కొంటుంది. మమ్మల్ని పంజరంలో బంధించినందుకు మేం ఎంతగా బాధపడి తపించి పోతున్నామో ఆ 'మనిషి'కి ఏం తెలుసు???

పక్షి ప్రతిరోజూ తనపొట్ట తనుపోషించుకోవటానికి ఆహారం వెదుక్కొంటుంది. స్వేచ్ఛను అనుభవిస్తూ, తన ఆహారం తను వెదుక్కోవటంలో ఉన్న ఆనందం, తృప్తి 'మనిషి' కేం తెలుసు? స్వార్థపరుడైన 'మానవుడు' పది కాలాలపాటు నిల్వ వేస్తాడు. ఎవరో సంపాదించిన దాన్ని 'మనిషి' అనుభవిస్తాడు. సోమరిపోతు!!

**దోమ** : మా దోమల్ని, నల్లుల్ని, ఈగల్ని, అనేక కొత్తకొత్త విషపు మందులు కనుక్కోవటం ద్వారా 'మనిషి' మమ్మల్ని మూకమ్మడిగా హత్యలు చేస్తున్నాడు, మమ్మల్ని మూకమ్మడి గా హత్యలు చేస్తున్నాడు, మమ్మల్ని సర్వనాశనం చేస్తున్నాడు. దాన్ని ఏమైనా మనం అరికట్టాలి! సమూహిక హంతకుడైన "మనిషి" పై తప్పక తీవ్ర చర్య తీసుకోవాలి.

మనం అంతా "జంతువులం" అయుండి కూడా "మనిషి" చేసే హత్యల్ని,అన్యాయాల్ని అక్రమాల్ని, అరికట్టలేక పోవటం మనకి తలవంపు, అవమానకరం- నీచమైన మానవుల్లా మన జంతువుల్లో కులాల అంతరాలు లేవు! మనం అంతా మూకమ్మడిగా సమూహిక హంతకుడైన "మనిషి" పై తీవ్ర చర్య తీసుకోవాలి.

("ఢాం"తుపాకి పేలింది ఒకప్రక్కనుంచి-

రివ్వునబాణం వచ్చింది మరోప్రక్కనుంచి-

ఓ లేడి పిల్ల చనిపోయింది.

అన్ని జంతువులు పారిపోయాయి.

వేటకోసం షికారీకి వచ్చిన ఓ నాగరికుడు ఓ ప్రక్క, విల్లు అమ్ములు ధరించిన ఓ అడవి మనిషి మరోప్రక్క వచ్చారు. వాళ్లు మాట్లాడరు. సౌజ్ఞలతో అరుపులతో 'చంపింది నేనంటే నేను, నేను అన్నట్లు మూకాభినయంతో వ్యక్తం చేస్తారు. చాలా ఉద్రేకంగా, తుపాకితో కాల్చి ఆటవికుడ్ని చంపుతాడు నాగరికుడు. విలుకాడు మరణిస్తాడు దూరాన పడి.- నాగరికుడు, బాధతో పడివున్న లేడిపిల్లని తీసుకొని వెళ్లిపోతాడు.

తర్వాత అన్ని జంతువులు భయం, భయంగా అక్కడికి చేరుకుంటాయి.. విషాదంలో జంతువులు నృత్యరీతిలో ...)

ఇది ఒక బాధా సమయం

ఇది ఒక చీకటి రాతిరి

ఆశలు తీరని ఘడియలు ఇది
కోరికలు తీరని వేళలు ఇవి
మనసున భయముగ ఉన్నది
తనువు కంపించు చున్నది
కోకిల కూతకు సమయం కాదిది
నెమలి నృత్యానికి ప్రదేశం కాదిది.



(అన్ని జంతువులు బాధగా మౌనంగా ఉండిపోతాయి.)

**గుడ్లగూబ** : చూశారా? మనిషి మనకు చేస్తున్నచెడ్డను గూర్చి వాపోయాం. కాని వాళ్ళజాతి, వాళ్ళ జాతి తోనే హింసింప బడుతోంది. దీనికేం చేస్తాం?

"SOCRATES" ని, విషం ఇచ్చి చంపలేదా?తర్వాత అతను "గొప్ప విజ్ఞానవంతుడ"ని పూజించలేదా?

"JESUS CHRIST" ని, శిలువ వేసి చంపలేదా? తర్వాత అతన్ని "దేవుని బిడ్డ" అని పూజించ లేదా?

సత్యం, శాంతి, అహింసను బోధించే మహాత్మాగాంధీని, వాళ్ళ వాళ్ళే చంపలేదా? తర్వాత అతన్ని "జాతిపిత"గా ఆరాధించ లేదా?

అదంతా ఎందుకు, ఈ మధ్యనే శ్రీమతి ఇందిరాగాంధీని దారుణంగా హత్య చేయలేదా? ఆ తర్వాత ప్రియతమ ప్రధానిగా "అమ్మ"గా కొలవ లేదా? అంతటా వుంది ఇది.

మానవుడు "శాంతి"ని ప్రబోధించటం!

"యుద్ధాని"కి ప్రయత్నాలు చేయటం! మనకు తెలియదని కాదు.

మానవుడుతన విజ్ఞానంతో కనుక్కొన్నది మూకుమ్మడిగా చంపటానికి ఉపయోగిస్తు న్నాడు. ATOMBOMB అమాయకుల మీద విసిరి, అది మానవజాతి సంరక్షణ కోసం "అణ్వాస్త్ర పరీక్ష" జరిగిందని చెప్పుకోవటం లేదా?

దైవం సృష్టించిన అన్ని జీవరాసుల్లోని అతి నికృష్టమైన జన్మ- మనిషి!!

పులి పులిని చంపదు!         సింహం సింహాన్ని చంపదు!

ఏదీ తన జాతిని నాశనం చేసుకోదు.

అదైనా కేవలం ఆకలి తీర్చుకోటానికే జంతువులు చంపటం జరుగుతుంది.

కాని "మనిషి" ఇతర జాతుల్నే కాక, ఆహారం కోసమే కాక స్వార్థంతో తన జాతిని, తనే నాశనం చేసుకొంటున్నాడు.

మీరు మాత్రం మనిషిలా ప్రవర్తించకండి! మనిషి కన్నా పశువు నయం! మీరు జంతువుల్లా ప్రవర్తించండి చాలు!

ఇక ఇంతటితో ఈ సభ ముగిద్దాం, మరోసారి కలుద్దాం!

**గోవు** : (ఆవేశంతో) కాదు. ఈ తీర్పు సరిపోదు. ఈ సమయంలో మనం జంతువుగా ప్రవర్తించ వలసిన ముఖ్యమైన కర్తవ్యం ఒకటి ఉంది. ఇక్కడున్న ఏ జంతువు విస్మరించ కూడదు. సభకు వచ్చిన అతిథి లేడిని చంపినా మీరందరూ సాధు జంతువుల్లా నోరు మూసుకొని ఉండటం ఏంబాగోలేదు.ప్రకృతిని ఆరాధించడం, సహజంతువులతో కలసి మెలసి సంతోషంగా జీవించడం మానవత్వమున్న మనిషి చేయవలసిన పని. ఇదే మంచితనం - గొప్పతనం- సంస్కారం - సనాతన ధర్మం.

అహింసో పరమోధర్మ

భూతదయే పరమార్థం, అని

జీవకారుణ్య భావమే మానవ లక్షణమని, ఎందరో మహానుభావులు ఎలుగెత్తి చాటినా, ఏదో ఒక విధంగా జంతుహింస జరుగుతోంది. ఎందరో మహాపురుషులు జంతుహింస పట్ల వ్యతిరేకత చూపుతున్నా, జీవకారుణ్య సంఘాలు స్థాపిస్తున్నా, ప్రాథమిక క్షీరదాల రక్షణ సంస్థలు నెలకొల్పుచున్నా, వన్యమృగ సంరక్షణ సంస్థలు వెలుస్తున్నా- ఆహారం కోసమో, వినోదం కోసమో, పరిశోధనల పేరిట నిత్యం జంతుబలులు జరుగుచున్నాయి. ఇది చాలా హృదయవిదారక మయిన విషయం. ఇప్పుడే.. ఇక్కడే ... మీ కళ్ళ ముందే "మనిషి" మనలో ఓ సాధు జంతువును హత్య చేశాడు. ఇది దారుణమైన హత్య ! ఇది సహించ రాని విషయం! ఈ విషయంలో సాధుజంతువులు సైతం మనిషిపై ప్రతీకారచర్య తీసుకోవాలి. తప్పదు - ప్రపంచ జంతువుల్లారా ఏకంకండి-మీ కొమ్ముల్ని-కోరల్ని... కాళ్ళగిట్టల్ని... ఉపయోగించండి. ముందు ఈ హత్య చేసిన "మనిషి" పై ప్రతీకారం తీర్చుకోండి - పదండి ముందుకు ....

(అన్ని జంతువులు అరుపులతో.. గర్జనలతో ... పరుగులు తీస్తాయి.)

పులి అరిచే "ఘాంక్రింపు"

సింహం చేసే "ఘర్జన"

ఏనుగు పెట్టే "ఘీంకారం"

తీసుకు రావాలి చైతన్యం!

సాధుజంతువులలో చైతన్యం!

అది విని

పక్షులు "కిల కిల" అరవాలి

కోతులు "కిచ కిచ" మనాలి

కప్పలు "బెక బెక" లాడాలి

నక్కలు "ఊళలు" వేయాలి

గాడిదలు "ఓండ్రాలు" చెయ్యాలి

ఈ అరుపులకే మనిషి
హడలి చావాలి!!!

"పంజా" విప్పిన పులిరాజా!
"కోరలు" తెరిచిన మృగరాజా!
"తొండ" మెత్తిన గజరాజా!
తీసుకురండి ఆవేశం!
సాధు జంతువులలో ఆవేశం!
అది చూచి
"కొమ్ములు" కదల్చాలి గోవులు
"గిట్టలు" తొక్కాలి జింకలు
"ముక్కులు" మెదపాలి పక్షులు
"గోళ్ళు" విప్పాలి గెద్దలు
"రెక్కలు" చాపాలి రాబందులు
యీ ఆయుధాలకే మనిషి
ముక్కలై పోవాలి!!!
(తెల్లవారుతోంది. అరుణోదయం కావస్తోంది.
ఆకాశం ఎర్రని కాంతితో భయంగా కనిపిస్తోంది. నాగరికుణ్ణి జంతువులు పట్టి, తొక్కి,
గోళ్ళతో రక్కి హతమారుస్తాయి.
అప్పుడు ప్రకృతి ప్రళయకాలంలోలా ఉరుములతో, మెరుపులతో ఆకాశం ఉరిమి
పడుతోంది.
ప్రకృతి ముందు మానవుడు ఎంత అల్పజీవో తెలియజేస్తున్నట్లుంది!!!)
---------------------- (సమాప్తం) ----------------------

---

**" యుద్ధంతో భూస్థలాన్ని**
**జయించవచ్చో, లేదో, కాని,**
**అభినయంతో రంగస్థలాన్ని**
**జయించ వచ్చును ! "     ------------- రారాజు**

## సూచనలు

---

కథ ప్రారంభ సమయం : సంధ్యా సమయం
కథాగమనం : రాత్రి సమయం
కథ ముగింపు సమయం : అరుణోదయ సమయం

కథ ప్రారంభంలో పాటలు: ( SHADOW PLAY
కథ ముగింపులో పాటలు : )

కథా ప్రారంభం : **SUN SET ON CYCLORAMA**
కథ అంతిమం : **SUN RAISE ON CYCLORAMA**
కథ జరిగిన స్థలం : చింతపల్లి అడవులు
లేదా శ్రీ అల్లూరి సీతారామరాజు పోరాడిన మన్యం.

---

- అన్ని జంతువులు ఉండనక్కర లేకుండానే కొన్ని జంతువులతోనే ప్రదర్శన చేయవచ్చును.
- ఒక జంతువు యొక్క మొత్తం డైలాగులో కొంత మాత్రం అయినా చెప్పినా సరిపోతుంది.
- ముకవాడములు (**MASKS**) తయారు చేసుకోలేని వారు ఆడ, మగపిల్లల ను **UNIFORMS** లో ఉంచి జంతువుల్లా అభినయిస్తూ ప్రదర్శించవచ్చు.
- మైకులు పిల్లలకు తగినంత ఎత్తులో ఉండేటట్లు చూసుకోవలెను.

---

## ప్రదర్శనల గురించి

**<u>మొదటి ప్రదర్శన</u>** :

కొటాక్ సైలేషియస్ స్కూల్ (వాల్తేరు, విశాఖపట్టణం) ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫైల్ గౌరువార్థం జరిగిన విందు సందర్భంగా విద్యార్థులు యీ నాటకాన్ని 18 మార్చి 1979 న మొదటిసారిగా శ్రీమతి ప్రమీల అబ్బూరి దర్శకత్వంలో ప్రదర్శించారు.

**<u>మూడవ ప్రదర్శన</u>** :

నవంబరు 1981 లో ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ వారు నిర్వహించిన జిల్లా స్థాయి గేయ నాటిక పోటీలలో (**B.H.P.V.**) తెలుగు మీడియం విద్యార్థులు శ్రీ టి.పి.ఎన్. ఆచార్యులు గారి దర్శకత్వంలో ప్రదర్శించగా ప్రత్యేక బహుమతి లభించింది. ఈ పోటీలు ఆంధ్రా యూనివర్శిటీలో నిర్వహించ బడ్డాయి.

<u>రెండవ ప్రదర్శన</u> :

శనివారం 24 అక్టోబరు 1981 లో HEAVYSLS CLUB (విశాఖపట్టణం) లో B.H.P.V. ఆడిటోరియంలో 'నటాలి' ఆధ్వంర్యంలో తెలుగు మీడియం విద్యార్థులచే ప్రదర్శి:చ బడింది.

ప్రదర్శకులు :

| | | | |
|---|---|---|---|
| **నక్క** | : చి॥ టి.ఈశ్వర రావు | **కాకి** | : చి॥ రామలక్ష్మి |
| **దోమ** | : చి॥ కృష్ణవేణి | **కుక్క** | : చి॥ అథిల్ రెహమాన్ |
| **జింక** | : చి॥ టి.పి. శ్రీధర్ | **గుడ్లగూబ** | : చి॥సత్యనరాయణ |
| **గోవు** | : చి॥ కె.శ్రీధర్ | **కోడి** | : చి॥ బాబిరాజు |
| **తేనెటీగ** | : చి॥పి.గాయిత్రీదేవి | **సింహం** | : చి॥ దిలీప్ కుమార్ ధీపా |
| **పులి** | : చి॥ అబీధ్ | **పావురం** | : చి॥ కె. రాజేశ్వరి |
| **ఏనుగు** | : చి॥ పి.వి.కె. శ్రీధర్ | **చిలుక** | : చి॥ బుచ్చికుమారి |

ఇంకా

**నాగరికుడు** : శ్రీ జి.సత్యనారాయణ

**అనాగరికుడు** : శ్రీ ఎ. జగన్నాథరావు

**ఆర్గనైజర్ & మ్యూజిక్ దర్శకత్వం** : శ్రీ టి.పి.ఎన్. ఆచార్యులు

**గాయకులు** : శ్రీ టి.పి.ఎన్. ఆచార్యులు, శ్రీ టి.పి. విజయరాఘవన్,
శ్రీమతి వై.సావిత్రి, శ్రీ త్రిమూర్తులు

**మృదంగం** : శ్రీ ఎమ్. వల్లీ సుబ్రహ్మణ్యం

**లైటింగ్** : శ్రీ డి. కృష్ణమూర్తి

**ముకవాడములు (MASKS)** : శ్రీ అబ్బూరి గోపాలకృష్ణ

**రంగాలంకరణ & దర్శకత్వం** : శ్రీ కొత్తపల్లి బంగారరాజు

గమనిక:

**"A UNIQUE CONVECTION OF ANIMALS, BIRDS AND INSECTS" BY D.L. NARASIMHAM ఆంగ్ల కథను చదివి ఉత్తేజంపొంది నేను ఈ నాటిక రాశాను.**

---

సహకారకులు :

శ్రీయం.వి.ఎస్. ప్రసాదరావు, శ్రీ సి.ఆత్రేయ, శ్రీ హరినాథరెడ్డి (అర్నాద్), శ్రీ పి. బాబురావు, శ్రీ ఎల్. బాబూరావు, శ్రీఎల్. జాన్ ప్రసాద్, శ్రీ గురుదేవ్, శ్రీ ఎల్. క్రిష్టఫర్, శ్రీ బి. రామయ్య, శ్రీ ఎ. లక్ష్మీపతి, శ్రీ లక్ష్మీనరసింహం, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీకె.రామారావు, శ్రీ టి. కామేశ్వరరావు, శ్రీ ఎన్.సి. సుబ్బారావు, మొ॥వారు.

---

**నాలుగవ ప్రదర్శన :**

లేడీస్ క్లబ్, షీలా నగర్ (విశాఖపట్టణం) ఆద్వర్యంలో బాలలతో 22 మార్చి 1988 న ప్రదర్శించారు. పర్యవేక్షణ శ్రీ కొత్తపల్లి బంగార రాజు.

**ఐదవ ప్రదర్శన :**

ఎస్,వి.టి.కాలేజి, గాజువాక, ఆద్వర్యంలో విద్యార్థులతో 13 మార్చి 1992 న ప్రదర్శించారు. పర్యవేక్షణ శ్రీ కొత్తపల్లి బంగార రాజు.

**ప్రసారం :**

ఎస్,వి.టి.కాలేజి, గాజువాక, ఆద్వర్యంలో విద్యార్థులతో 23 మార్చి 1991 న ఆకాశవాణి, విశాఖపట్టణం కేంద్రం నుంచి ప్రసారమైనది.

---

---

## పత్రికా ప్రశంసలు

---

గ్రంథావని 18-7-86, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

### నీ కన్నా పశువు నయం

ఇది పిల్లలకూ, అంతకన్నా ఎదుగుబాటు లేని పెద్దలకూ వుద్దేశించి రాసిన చిన్న నాటిక. పెద్దలకు కూడా వుద్దేశించడం చేతనే అయివుంటుంది, రచయిత భాషా విషయంలో పిల్లల మాట మరిచాచినానిపిస్తుంది నాటిక చదువుతూంటే.

దీనిలో పాత్రలన్నీ పక్షులూ, జంతువులున్నా వానిలో కొన్ని మాట్లాడతాయి. కొన్ని మాట్లాడవు.

"దైవ సృష్టిని నాశనం చేసే అధికారం ఎవరిచ్చారు ఈ మానవునికి? దీనిని అరికట్టే మార్గాలు, పథకాలు ఆలోచిద్దాం" అని అడవిలోని పశుపక్ష్యాదులు సమావేశం అవుతాయి.

సభారంభంలో అధ్యక్షుని ఎన్నికకై తగినంత పోటీ కోలాహలం జరిగాక "నీచమైన మానవుల్లాగ ... కించపరచుకోనక్కర్లేదు. సమాన హోదాతో రౌండ్‌టేబుల్ సమావేశం జరుపుకుందాం" అనుకుంటాయి. అలాగే సభ జరుగుతుంది.

కోకిల మధురంగా పాడుతుంది.

నెమలి నాయకత్వాన నృత్యం సాగుతుంది.

గోవు ప్రసంగిస్తుంది. 'గోమాత' అంటూనే తన్నూ, తన సంతానాన్ని నానా హింసలు పెడుతున్న మానవుని హిపోక్రసీని ఖండిస్తుంది.

కాకి ప్రసంగిస్తూ తమలో వున్న సంఘీభావం, న్యాయపరత్వం మచ్చుకేనా లేని 'జీవి' మనిషి అని అసహ్యం కనబరుస్తుంది.

అలాగే కోడి, తేనెటీగ, సిహం, పులి, ప్రసంగిస్తాయి. పావురం, ఏనుగు, కుక్క, చిలుక, చివరకు దోమ మనిషి చేస్తున్న దౌర్జన్యాలను ఖండిస్తూ అంతా మూకుమ్మడిగా మనిషిపై తీవ్ర చర్య తీసుకోవాలనుకుంటాయి.

ఈ గుంపు మీదికి ఇద్దరు మానవులు ఆయుధాలు ప్రయోగించి ఒక లేడిని చంపుతారు. ఆ చచ్చిన జంతువు కోసం ఒక మనిషి రెండో వాడిని చంపుతాడు.

ఆ దౌర్జన్యానికి జంతువులు కసిరేగి ఒక్కుమ్మడిగా ఆ హంతక నాగరికుణ్ణి చంపేస్తాయి.

కల్పన బాగుంది. రచనా బాగుంది. ముందు చెప్పినట్లు భాష విషయంలో తగు శ్రద్ధ తీసుకొని వుంటే దీని వుద్దేశానికి - పిల్లల నాటిక - తగివుండేది.

పుస్తకానికి ఒకే మాట రాస్తూ అబ్బూరి గోపాలకృష్ణగారు దీనిని నాటకం కాదంటూనే, దీని ప్రదర్శన చూసి ఆనందించాను అన్నారు.

నేనయితే చూడలేదు కాని, చూస్తే ఆనందించగలననే అనిపించింది.

అయితే, ఆయనే ఈ గ్రంథకర్త రచయిత కాదంటే తమకేం పేచీ లేదన్నారు. కాని, దానిని మాత్రం అంగీకరించలేను. 48 పుటలున్న చిన్న పుస్తకమే అయితేనేం ఈ నాటికను ఎదుట పెట్టుకొని రచయితను రచయితే కాదనగల అహంకారం చూపలేను సుమండి.

విజ్ఞానదాయకంగా, ఆలోచింప చేసే విధంగా సాగిన ఈ కల్పనకు ధన్యవాదములు.

------- అవంతి.

---

పుస్తక సమీక్ష కళాజగతి, ది. 20-8-1986

## నీ కన్నా పశువు నయం

చక్కని కల్పన - ఘాటైన సంభాషణలు. ముఖ్యంగా ఈ నాటిక పిల్లలకు మాత్రమే ఉద్దేశించి రాసినా, ఇతివృత్తం పెద్దలకు చెంప దెబ్బే!

టైటిలును నిర్ణయించడంలోనే రచయిత అభ్యుదయ భావాలు ఎటువంటివో ఊహించుకోవచ్చు.

ఈ నాటిక ప్రదర్శించడం సాహసమే! ప్రదరి&శంచగలిగితే నటులను ఎడ్యుకేట్ చేయడమే కాక, ప్రేక్షకులను కూడా ఎడ్యుకేట్ చేస్తుంది.

ఇందులోని పాత్రలు సంబాషించే జంతువులు కొన్ని ... సంభాషించని జంతువులు కొన్ని.

మంచి ప్రయోగాత్మక నాటిక ! ---------- కే.ఈ.

---

కళాదర్బార్, సాంఘిక-సాంస్కృతిక మాసపత్రిక ఎడిటర్: లోలుగు అప్పాజీ
సంపుటి 5, సంచిక 10-11 మే-జూన్ రాజమండ్రి

## నీ కన్నా పశువు నయం

శ్రీకొత్తపల్లి బంగార రాజు వ్రాసిన తెలుగులో మొట్టమొదటి మాస్క్ (ముకవాడము)నాటికను, బి.హెచ్.పి.వి. షీలానగర్ (విశాఖ) మహిళా మండలి వారు ఆధ్వర్యంలో 22 మార్చి 1988 సాయంత్రం 9 గంటలకు శ్రీరామ నవమి ఉత్సవాలలో ప్రదర్శించారు.

పిల్లలు - పశువుల్లా నటించి ఆడి - పాడి చెప్పే ఈ నీతి కథ చాలా విజ్ఞానదాయకంగా వుండటంవల్ల పిల్లలలో చక్కగా సంభాషణలు చెప్పి నందువల్ల విజయవంతమైంది.

పాటలు, మాటలు, సంగీతం, రంగాలంకరణ, లైటింగ్ వివిధ హంగులతో ప్రయోగాత్మక రచన కావటం మరింత రక్తికట్టింది.

ఈ నాటికని శ్రీమతి లక్ష్మీరాజు నిర్వహణ బాధ్యతలు స్వీకరించగా శ్రీమతి విజయకుమారి దర్శకత్వ బాధ్యతలను స్వీకరించి ఎంతో నేర్పుగా చక్కగా ప్రదర్శించారు. ఈ నాటిక పర్యవేక్షణ రచయిత శ్రీ కె. బంగార్రాజు వహించారు.

---

కళ ఏప్రియల్ 1988

## నీ కన్నా పశువు నయం

శ్రీకొత్తపల్లి బంగారురాజు వ్రాసిన తెలుగులో మొట్టమొదటి మాస్క్ (MASK) నాటికని (B.H.P.V.) షీలానగరం (విశాఖ) మహిళా మండలి వారి ఆధ్వర్యంలో 22 మార్చి 1988 సా॥ 9 గంటలకు శ్రీరామ నవమి ఉత్సవాలలో ప్రదర్శించారు.

పిల్లలు - పశువుల్లా నటించి ఆడి - పాడి చెప్పే ఈ నీతి కథ చాలా విజ్ఞానదాయకంగా వుండటంవల్ల పిల్లలలో చక్కగా సంభాషణలు చెప్పి నందువల్ల విజయవంతమైంది.

పాటలు, మాటలు, సంగీతం, రంగాలంకరణ, లైటింగ్ వివిధ హంగులతో ప్రయోగాత్మక రచన కావటం మరింత రక్తికట్టింది.

పులి పులిని చంపదు
సింహం సింహాన్ని చంపదు

ఏదీ తన జాతిని తాను చంపుకోదు. కాని మనిషి మనిషిని చంపుతాడు.

లేడి సాధు జంతువు
సర్పం విష జంతువు
పులి క్రూర జంతువు
అది పశువు నైజం.

కాని మనిషి వంచన గుణం  అంచనా వేయటం ఎవరితరంకాదు.

అడవిలో జంతువులన్నీమనిషి చేసే అన్యాయాల్ని, అక్రమాల్ని అరికట్టాలని అందుకు పథకం వేయ్యాలని సభ జరుపుకుంటాయి. ఈ జంతువులన్నీ మనిషి దొంగబుద్ధిని, కులతత్వాన్ని, హిపోక్రసిని, అబద్దాలకోరుతనాన్ని అవిశ్వాసతని, స్వార్థపరత్వాన్ని, పిరికితనాన్ని మొదలగు లోపాల్ని ఎత్తి చూపి అవి పశువుల్లో ఎంతమాత్రం లేవని పశువులే మనుషులుకన్నా గొప్పవని ఎలుగెత్తి చాటుతాయి.

ఓ అనాగరికుడు బాణంతోని, ఓ నాగరికుడు తుపాకుతోని ఒకేసారి ఆ సభలో లేడిని చంపుతారు. నాగరికుడు, ఆ అనాగరికుని చంపి, లేడిని తీసుకొనిపోతాడు. అతిధి లేడిని చంపినందుకు జంతువులకు పౌరుషం వచ్చి, వెళ్ళి ఆ హంతకుణ్ని గోళ్ళతో రక్కి, ముక్కులతో, కొమ్ములతో పొడిచి గిట్టలతో తొక్కి హతమారుస్తాయి. ప్రళయకాలంలోలా అప్పుడు ఉరుములు మెరుపులు వస్తాయి. ప్రకృతిముందు మానవుడు అల్పజీవి అని నిరూపించబడుతుంది.

శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యం (మృదంగం), శ్రీమతి వి.లీలా కుమారి (వయొలిన్) సంగీతం సమకూర్చారు. శ్రీమతి జె. విశాలాక్షి, శ్రీమతి జి.పి. విజయకుమారి, శ్రీమతి పి. లక్ష్మీరాజు, శ్రీ ఎమ్. ప్రేమలతలు పాటలు బాగా పాడి  నాటికని మరింత బాగా రక్తికట్టించారు.

చి॥ జి.వి.ఎన్. కళ్యాన చక్రవర్తి (నక్క), ఎస్. అనిల్ కుమార్ (సింహం), ఆర్. విక్రమ్ కుమార్ (ఏనుగు) వి.సుధీర (కాకి), పాత్ర బాగుగా నటించి ప్రేక్షకుల్ని ఆకట్టుకొన్నారు.

డి. మురళీకృష్ణ (దోమ), డి.కళ్యాణమోహన్ (కుక్క), బి.సుషుమ (జింక), కె. వర్ధిని (గుడ్లగూబ), ఏ.ఎస్. విజయశాంతి (గోవు), ఏ.బి. వినయ్‌శ్యాం (పులి) పాత్రలు పోషించారు.

బి. సుమంత్ నాగరికుడుగా, వి. భీమరాజు అనాగరికుడుగా నటించారు. జంతువులు తెలుగులో మాట్లాడుతాయి. కాని, ఈ మనుష్యలకు మాత్రం జంతువుల్లా మాటలు లేవు. ఇది రచనలో వైవిధ్యం.

ఈ నాటికని శ్రీమతి పి. లక్ష్మీరాజు నిర్వహణ బాధ్యతలు స్వీకరించగా, శ్రీమతి  విజయ కుమారి దర్శకత్వ బాధ్యతలను స్వీకరించి ఎంతో నేర్పుగా, చక్కగా ప్రదర్శించారు. ఈ నాటిక పర్యవేక్షణ రచయిత శ్రీ కె. బంగార్రాజు వహించారు.

---

**'పాత్ర' కు గుణపాఠం-'ప్రేక్షకుని' కి పాఠం, అవుతుంది!**

**"పాత్రధారణ- వ్యక్తి వికాశం కోసమే!"-అని, పాత్ర మనకు నేర్పుతుంది!**

**" సమాజ శ్రేయస్సే నాటక లక్ష్యం!"- అని, నాటకం మనకు బోధిస్తుంది!**

**---------- రారాజు**